విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలి

- ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి
- విద్యుత్ అధికారులతో సమీక్ష

సమీక్షలో మాట్లాడుతున్న సీఎండీ వరుణ్‌రెడ్డి

ములుగురూరల్/ఏటూరునాగారం, ఆగస్టు 1 : విద్యుత్‌కు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్‌రెడ్డి అధికారులకు సూచించారు. ములుగు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యుత్‌శాఖ అధికారులతో ఆయన గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎండీ మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలన్నారు. వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. రెవెన్యూ పరమైన కలెక్షన్‌లను పూర్తి స్థాయిలో చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో సీజీఎంలు మధుసూదన్, కిషన్, అశోక్, రాజు, చౌహాన్, సదర్‌లాల్, ఎస్ఈ మల్చూర్‌నాయక్, డీఈ నాగేశ్వర్ రావు, సదానందం, జిల్లా పరిధిలోని ఏడీఈ, ఏఈలు పాల్గొన్నారు. ములుగు మండలంలోని పందికుంట, రామచంద్రాపురం గ్రామాల్లోని సబ్ స్టేషన్‌లను గురువారం సీఎండీ వరుణ్‌రెడ్డి తనిఖీ చేశారు. సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ సమస్యలపై ఆరా తీశారు. కొడిశలకుంటలో నూతనంగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్ పనులను ఆయన పరిశీలించారు. ఏటూరునాగారం మండలంలోని చిన్నబోయినపల్లి, శివ్వాపూర్‌లో విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసేందుకు గురువారం అవసరమైన స్థల పరిశీలన చేశారు. కార్యక్రమంలో సీజీఎం కిషన్, ఎస్ఈ మల్చూర్, డీఈ నాగేశ్వర్ రావు, ఏడీ సుధాకర్, ఏఈ అశోక్, లైన్ ఇన్‌స్పెక్టర్ సమ్మయ్య, సబ్ ఇంజినీర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఏ నిబంధనలు విధిగా పాటించాలి

గణపురం, ఆగస్టు 1 : ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత, ఆర్టీఏ నిబంధనలను పాటిస్తూ ప్రమాదాల నివారణకు సహకరించాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఎండీ సందాని అన్నారు. గురువారం మండలంలోని చెల్పూర్ జీపీ పరిధి రవాణా శాఖ కార్యాలయంలో భూపాలపల్లి సీఐ నరేశ్‌తో కలిసి రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై లారీ ఓనర్స్ అసోసియేషన్, లారీ డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓవర్ స్పీడ్, ఓవర్ టేక్ చేయడం, మద్యం, మత్తు పదార్థాలు సేవించి వాహనాలు నడపడమే ప్రమాదాలకు ప్రధాన కారణం అన్నారు. అనుమతిలేని ప్రదేశాలలో వాహనాలను పార్కింగ్ చేయడం నిషేధమని, అలాంటి సంఘటనల వల్ల ప్రమాదాలు జరిగి ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. సకాలంలో వాహన పన్నులు చెల్లించాలని, వాహనానికి సంబంధించి అన్ని పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. సమావేశంలో ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, కాకతీయ లారీ ఓనర్స్, డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, డ్రైవర్లు పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌లో బదిలీలు

హనుమకొండ, ఆగస్టు 1 : సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లాలోని స్త్రీ, శిశు సంక్షేమశాఖలో ఉద్యోగులను బదిలీ చేశారు. బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ములుగు జిల్లా ఏటూరునాగారం సీడీపీవో కందుల స్వాతికి పరకాల ప్రాజెక్టు సీడీపీవోగా పోస్టింగ్ ఇచ్చారు.

సీఎం, డిప్యూటీ సీఎం క్షమాపణ చెప్పాలి

- బీఆర్ఎస్ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు జనార్దన్, మున్సిపల్ వైస్‌చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి
- అంబేద్కర్ సెంటర్‌లో రేవంత్ దిష్టిబొమ్మ దహనం

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కృష్ణకాలనీ, ఆగస్టు 1 : అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వారికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని పార్టీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పటేల్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గండ్ర హరీశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాలతో మేరకు గురువారం జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను పార్టీ శ్రేణులు దహనం చేశాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్ర జాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా రేవం త్ మాట్లాడారని, ప్రజాస్వామ్య బద్ధంగా పార్టీలు మారవచ్చన్నారు. ఆయన కూ డా బీఆర్ఎస్‌లో జడ్పీటీసీ, టీడీపీలో ఎ మ్మెల్యే, ఎమ్మెల్సీ అయి కాంగ్రెస్‌లోకి వచ్చారని గుర్తు చేశారు. పార్టీలు మారిన తర్వాతే ఆయన సీఎం అయ్యాడన్నారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి ప్రజాస్వామ్యబద్ధంగా 1/3 ప్రకారంగానే కాంగ్రెస్ సీఎల్పీని బీఆర్ఎస్‌లో వీలీనం చేశారన్నారు. సునీతా లక్ష్మారెడ్డి, సబితా ఇంద్రారెడ్డిని ఉద్దేశిస్తూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఏ ముఖం పెట్టుకొని అసెంబ్లీకి వచ్చారని అవమానించడం ఆయన విజ్ఞతకు వదిలిపెడుతున్నామన్నారు. ఇప్పటికైనా సీఎం, డిప్యూటీ సీఎంలు మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ముంజంపల్లి మురళీధర్, భక్తాంజనేయస్వామి ఆలయ చైర్మన్ కుమార్‌రెడ్డి, నాయకులు సెగ్గం సిద్దు, మాడ హరీశ్‌రెడ్డి, మందల విద్యాసాగర్ రెడ్డి, కరాటే శ్రీనివాస్, ఎండీ కరీం, ప్రేమ్, చిరంజీవి, యూత్ అర్బన్ అధ్యక్షుడు బుర్ర రాజు, జరుపుల భాస్కర్, ఆకుదారి మనోహర్, వంశీ పాల్గొన్నారు.

వ్యర్థాల సేకరణ పక్కాగా జరపాలి

భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ

ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 1 : ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్త సేకరణ పక్కాగా జరగాలని కలెక్టర్ రాహుల్‌శర్మ పంచాయతీ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ నుంచి వ్యర్థాల సేకరణ, స్వచ్ఛ వాహనాలకు జీపీఆర్ఎస్ ఏర్పాటు, సురక్షిత మంచినీటి సరఫరా, అంటు వ్యాధుల నియంత్రణకు చర్యలు, వన మహోత్సవం, యానిమల్ బర్త్ కేర్ యూనిట్ అందుబాటులోకి తేవడం, తదితర అంశాలపై మండల ప్రత్యేక అధికారులు, వైద్య, విద్య, ఆర్‌డబ్ల్యూఎస్, డీఆర్డీఏ, ఇరిగేషన్, ఎంపీడీవోలు, ఎంపీవోలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జీపీలు, మున్సిపాలిటీలో పారిశుధ్య కార్యక్రమాల పర్యవేక్షణకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేయాలని, రేపటి లోగా వాటి వివరాలు అందించాలన్నారు. జీపీ స్థాయిలో ప్రత్యేక అధికారి, కార్యదర్శి, ఏఎన్ఎం, ఆశా, మహిళా సంఘాలు, యువతతో టీములు ఏర్పాటు చేయాలని డీపీవోకు, అలాగే మున్సిపల్ స్థాయిలో వార్డు ప్రత్యేక అధికారి, వార్డు అధికారి, మెప్మా రిసోర్స్ పర్సన్స్, కౌన్సిలర్లుతో టీములు ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు సూచించారు. మున్సిపాలిటీలో వర్మి కంపోస్టు జరగడంలేదని, వారం రోజుల్లో వర్మీ తయారు ప్రక్రియ ప్రారంభం కావాలని కమిషనర్‌ను ఆదేశించారు. యానిమల్ భర్త్ కేర్ యూనిట్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. మంచినీటి వనరులను నెలలో మూడు దఫాలు క్లోరినేషన్ చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. భూగర్భజలాలను పెంచడానికి కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని, వ్యక్తిగత మరుగుదొడ్లు లేని ఇండ్లను గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని, ఇరిగేషన్ అధికారులు చెరువులు తనిఖీ పరిరక్షణ చర్యలు చేపట్టాలని, చెరువుల పరిస్థితిపై నివేదికలు అందజేయాలని ఆదేశించారు. లక్ష్యం మేర అన్ని శాఖలు మొక్కలు నాటాలన్నారు. టెలీ కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీపీవో నారాయణరావు, డీఆర్డీవో నరేశ్, డీఎంహెచ్‌వో మధుసూదన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, కమిషనర్ రాజేశ్వర్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాట్ల పనుల పరిశీలన

గణపురం : రాష్ట్ర మంత్రుల జిల్లా పర్యటన ఈ నెల 3న ఉన్నందున అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం మండలంలోని మైలారం గ్రామంలో ఇండస్ట్రియల్ పార్కు తదితర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు మంత్రులు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. విధులు కేటాయించిన సిబ్బంది ఎలాంటి అంతరాయం రాకుండా ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బీ ఈ ఈ వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూఎస్ ఈఈ నిర్మల, ఆర్డీవో మంగీలాల్, ఎంపీడీవో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి రాకేశ్ తదితరులు ఉన్నారు.

కేరళ బాధితులకు రూ.2లక్షల సాయం అందజేత

ములుగురూరల్, ఆగస్టు 1 : ప్రకృతి విపత్తు ద్వారా భయంకర వర్షాల కారణంగా సర్వం కోల్పోయిన కేరళ(వయోనాడ్) ప్రజలను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ రూ.2లక్షల సాయాన్ని చెక్కు రూపంలో గురువారం హైదరాబాద్‌లో మంత్రి సీతక్కకు అందజేశారు. అదేవిధంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్ సైతం రూ.50వేలను మంత్రికి అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

గ్రీవెన్స్‌ను ఆశ్రయించిన రైతులు

మంగపేట, జూలై 1 : అన్ని అర్హతలున్నా మొదటి, రెండో విడతల్లో రుణమాఫీ కాని పలువురు రైతులు గ్రీవెన్స్‌లో తమ వివరాలు నమోదు చేసుకుంటున్నారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులు గురువారం మంగపేట రైతు వేదిక వద్దకు వచ్చి వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్ సెల్‌లో ఏవో చేరాలుకు తమ వివరాలను అందజేశారు. పరిశీలించి రుణమాఫీ చేయాలని కోరారు.

తేలు కుట్టి బాలుడి మృతి

మహదేవపూర్,ఆగస్టు 1 : తేలు కుట్టి బాలుడు మృతి చెందిన సంఘటన మండలంలోని బొమ్మాపూర్ గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. మార రఘువరన్ (3) బుధవారం సాయంత్రం ఇంటి పరిసరాల్లో ఆడుకుంటున్న క్రమంలో తేలు కుట్టింది. గమనించిన కుటుంబ సభ్యులు మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం బాలుడు మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బొగ్గుల వాగు నీటి విడుదల

మల్హార్, ఆగస్టు 1 : మండలంలోని ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మధ్యతరహా బొగ్గుల వాగు ప్రాజెక్టు నీటిని గురువారం ఇరిగేషన్ ఏఈఈ రాజేశం విడుదల చేశారు. ప్రాజెక్టు నీటి సామర్థ్యం 0.41 టీఎంసీలు కాగా, పూర్తి స్థాయిలో నిండింది. దీని కింద 5,150 హెక్టార్ల వరి సాగువుతుందని, నాట్ల కోసం నీటిని విడుదల చేసినట్లు ఏఈఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మలహాల్‌రావు, బడితల రాజయ్య, బాపు, జంగిడి శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా ఆటో కార్మిక దినోత్సవ వేడుకలు

కృష్ణకాలనీ/ గణపురం, ఆగస్టు 1 : జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో జంగేడు, కాసింపల్లి ఆటో యూనియన్, గణపురం మండలం చెల్పూరు ప్రధాన చౌరస్తా వద్ద న్యూ కాకతీయ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ ఆటో కార్మికుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాసింపల్లి, జంగేడు ఆటో యూనియన్ అడ్డా అధ్యక్షుడు ఎండీ హైమద్ పాషా ఆటో కార్మికులతో కలిసి అంబేద్కర్ సెంటర్‌లో భారీ కేక్ కట్ చేశారు. కార్యక్రమాల్లో ఎండీ మహ్మద్, అజ్మీర్, రమేశ్, బూర్ల కుమార్, వాసు, రాజ్‌కుమార్, కుమార్, అఖిల్, లింగయ్య, శ్రీధర్‌బాబు, శ్రావణ్‌కుమార్, యూనియన్ అధ్యక్షుడు దొగ్గేల సుధాకర్, ఉపాధ్యక్షుడు పెరిక రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రసాద్, కోశాధికారి జూకుంటి దేవేందర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ పరామర్శ

మంగపేట, ఆగస్టు 1 : మండలంలోని కమలాపురానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మండల రవీందర్ సతీమణి రమ అనారోగ్యంతో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని గురువారం స్థానిక నాయకులు గురువారం పరామర్శించారు. వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పప్పు వెంకట్‌రెడ్డి, పబ్బోజు సత్యనారాయణచారి, బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎస్కే కుర్బాన్‌ఆలీ, కమలాపురం గ్రామ అధ్యక్షుడు తుక్కని శ్రీనివాస్, ఉద్యమకారుల సంఘ నాయకులు చీకుర్తి సుధాకర్, యాదండ్ల రాజయ్య, చల్లగురుగుల తిరుపతి, నడిగొట్టి సాంబయ్య, మండల మహిళా అధ్యక్షురాలు గోస్కుల లక్ష్మి, మండల ఉపాధ్యక్షురాలు పంపన పార్వతి, గ్రామ కమిటీ నాయకులు పగడాల వెంకట్‌రెడ్డి, చందర్‌రావు, కాసర్ల చంద్రం ఉన్నారు.


భూపాలపల్లిలో స్వీట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు

సుప్రీం తీర్పుపై ఎమ్మార్పీఎస్ హర్షం

ములుగు, జయశంకర్ జిల్లాల్లో నాయకుల సంబురాలు

కృష్ణకాలనీ/ మహదేవపూర్/ చిట్యాల/ కన్నాయిగూడెం/ కాటారం/ ములుగు రూరల్/ ఏటూరునాగారం, ఆగస్టు 1 : ఎమ్మార్పీఎస్ నేతృత్వంలో వర్గీకరణ కోసం మూడు దశాబ్దాలుగా మాదిగలు చేస్తున్న పోరాటానికి అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంపై మాదిగలు హర్షం వ్యక్తం చేశారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో వివిధ సంఘాల నాయకులు బైక్ ర్యాలీలు నిర్వహించారు. పటాకులు కాల్చి, స్వీట్లు పంచారు. మాదిగలకు విద్య, ఉద్యోగాల్లో జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి మందకృష్ణ మాదిగ నిర్వహించిన పోరాటం ఫలించిందని పేర్కొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి, మందకృష్ణ మాదిగ, ప్రధాని మోదీ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

కేసీఆర్‌తోనే ఎస్సీల కల సాకారం : జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

ములుగురూరల్, ఆగస్టు 1 : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే ఎస్సీల కల సాకారమైందని జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. సీఎంగా కేసీఆర్ ఉన్న సమయంలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించారన్నారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు వెలువరించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

ఎంపీవోగా వీరస్వామి బాధ్యతల స్వీకరణ

విధుల్లో చేరుతున్న వీరస్వామి

కాటారం, ఆగస్టు 1 : మండల పంచాయతీ అధికారి (ఎంపీవో)గా పిల్లి వీరస్వామి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా కాటారం ఎంపీవోగా పనిచేస్తున్న ఉపేంద్రయ్య ఖమ్మం జిల్లాకు బదిలీ చేయగా మొగుళ్లపల్లి ఎంపీవోగా పనిచేస్తున్న వీరస్వామి కాటారానికి బదిలీ అయ్యారు. ఎంపీడీవో కార్యాలయానికి వచ్చిన వీరస్వామి విధుల్లో చేరగా ఆయనకు సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.

పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలి

ములుగు కలెక్టర్ టీఎస్ దివాకర

ఇన్‌టేక్ వెల్ వద్ద పరిశీలిస్తున్న కలెక్టర్ టీఎస్ దివాకర

మంగపేట/ గోవిందరావుపేట/ ములుగు రూరల్, ఆగస్టు 1 : సీజనల్ వ్యాధుల నివారణకు పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా ఉండాలని కలెక్టర్ టీఎస్ దివాకర అధికారులను ఆదేశించారు. మంగపేట రైతు వేదికలో గురువారం సీజనల్ వ్యాధుల నివారణ, మండల అభివృద్ధిపై ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశానికి అదనపు కలెక్టర్ మహేందర్‌జీతో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డెంగీ, విష జ్వరాల నివారణకు కార్యాచరణతో ముందుకెళ్లాలని సూచించారు. పంచాయతీ, వైద్య సిబ్బంది సమన్వయంతో పారిశుధ్య డ్రైవ్ చేపట్టాలన్నారు. గ్రామాల్లో ఎప్పటికప్పుడు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి, ఫీవర్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎక్కడ డార్క్ స్పాట్ ఉండకుండా అవసరమైన లైటింగ్, సురక్షిత తాగు నీటిని సరఫరా చేయాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త సేకరించి సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి, కంపోస్ట్ అయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆశా కార్యకర్తల ద్వారా గర్భిణులను గుర్తించి టీకాలు సకాలంలో అందించాలన్నారు. వైద్యులు సమయ పాలన పాటించాలన్నారు. అనంతరం బిల్ట్ ఫ్యాక్టరీ భూములు, గోదావరి తీరం, ఇంటేక్ వెల్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తుల రవి, డీఎంహెచ్‌వో అప్పయ్య, తహసీల్దార్ వీరస్వామి, సీడీపీవో ప్రేమలత, ఎంపీడీవో శ్రీకాంత్, ఏవో చేరాలు, సూపరింటెండెంట్ సుదర్శన్, నాయబ్ తహసీల్దార్ మల్లేశ్వర్‌రావు, ఏపీఎం అప్పారావు, వైద్యులు నిఖిల్‌కుమార్, వైశాలి, యమున, బిల్ట్ ప్రతినిధి ప్రసాద్‌నాయర్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ రైతుకు రుణమాఫీ

అర్హులైన ప్రతీ రైతుకు బ్యాంకర్లు రుణం అందించాలని కలెక్టర్ దివాకర అన్నారు. మండలంలోని పస్రా నాగారం కెనరా బ్యాంకును గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతు రుణమాఫీ, లోన్‌ల రెన్యూవల్ ప్రక్రియను బ్యాంకు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా రుణమాఫీ పొందిన రైతులతో ఆయన మాట్లాడారు. రుణమాఫీ డబ్బులు రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేస్తే వారి పెట్టుబడి సాయానికి ఉపయోగపడతాయని సూచించారు. కలెక్టర్ వెంట బ్యాంకు మేనేజర్, ఏఓ జితేందర్‌రెడ్డి ఉన్నారు. అలాగే జిల్లాకు బదిలీపై వచ్చిన డీటీవో సయ్యద్ ఖలీద్ హుస్సేన్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ములుగు మండలం పత్తిపల్లి ప్రభుత్వ పాఠశాల గణిత ఉపాధ్యాయుడు సుతారి మురళీధర్ రచించిన ఎన్రిచ్మెంట్ ఇన్ బేసిక్ ఆపరేషన్స్ ఆఫ్ మ్యాథమెటిక్స్ అనే పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఏ రాజు, వీ శ్రీనివాస్, పీవీ శ్రీనివాస్, ఎన్ రజిత, టీ సుమతి పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

తల్లిపాల వారోత్సవాల్లో అధికారులు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

భూపాలపల్లిరూరల్/చిట్యాల/ఏటూరునాగారం/మంగపేట, ఆగస్టు 1 : తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని, అప్పుడే పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలు పట్టించాలని అధికారులు సూచించారు. తల్లిపాల వారోత్సవాలను గురువారం జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లాల్లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వందపడకల ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్‌తో కలిసి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలింతలు, డాక్టర్లు, స్టాఫ్ నర్స్‌లకు తల్లిపాల పట్టించడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ నవీన్ , పి.ఓ.ఎం.హెచ్.ఎన్ డాక్టర్ శ్రీదేవి, వైద్యులు పాల్గొన్నారు. భూపాలపల్లి మండలంలోని గొర్లవేడు అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ మందల సరోజ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ క్లస్టర్ సూపర్‌వైజర్ సునీత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తల్లిపాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఆశా వర్కర్లు గాజుల సుజాత, కొప్పుల లలిత, ఆయా లక్ష్మి, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు. చిట్యాల మండలంలోని నైన్‌పాక అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం, తల్లిపాలపై అవగాహన కల్పించారు. భూ పాలపల్లి సీడీపీవో అవంతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలోని బెస్తవాడ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం తల్లిపాల వారోత్సవాలను జిల్లా సంక్షేమాధికారి స్వర్ణలత లెనిన ప్రారంభించారు. తల్లిపాల వల్ల కలిగే ప్రయోజనాలను ఆమె వివరించారు. సూపర్‌వైజర్ ఆఫ్రీన్, అంగన్‌వాడీ కార్యకర్త రాజేశ్వరి పాల్గొన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగపేట మండల కేంద్రంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో ఈపీ ప్రేమలత, డీఎంహెచ్‌వో అప్పయ్య, ప్రత్యేక అధికారి రవి, సూపర్‌వైజర్లు, టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

సర్వేల పేరుతో ఆందోళనకు గురి చేయొద్దు

మంగపేట, ఆగస్టు 1 : మండలంలోని కమలాపురం గోదావరి రోడ్డుకు ఇరువైపులా గత 40 ఏళ్లుగా నివాసముంటున్న తమను బిల్ట్ భూముల ఆక్రమిత సర్వే పేరుతో ఆందోళనకు గురి చేయొద్దని బాధితులు కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. బిల్ట్ భూముల పరిశీలనకు కలెక్టర్ వస్తున్నారని తెలుసుకున్న బాధితులు మంగపేట తహసీల్ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో తమ గోడు వెల్లబోసుకున్నారు. ఎన్‌క్రోచ్‌మెంట్ ఎన్యుమరేషన్ ఆఫ్ బిల్ట్ ల్యాండ్స్-కమలాపురం పేరుతో ముద్రించిన పత్రాలను జూలై31న మండల రెవెన్యూ అధికారులు తమకు అందజేసినట్లు తెలిపారు. ఖాళీ పత్రాలు ఇచ్చి, కుటుంబ వివరాలు, ఎన్నేళ్ల నుంచి నివాసముంటున్నారు, ఇంటి స్వరూపం వంటి వివరాలు ఇవ్వాలని అడగటం తమను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నట్లు తెలిపారు. కాగా, కమలాపురం, మంగపేటకు చెందిన గ్రామ పెద్దలు పచ్చా శేషగిరి రావు, గుమ్మడి సోమయ్య, చింతా పున్నారావు, సిద్ధంశెట్టి వైకుంఠం బృందం కలెక్టర్‌ను కలిసి సమస్యను ఆయనకు వివరించారు. ఆందోళన పడొద్దని, నివాసాలకు ఎలాంటి సమస్య రాదని కలెక్టర్ తమకు తెలిపినట్లు వారు బాధితులకు వివరించారు. దీంతో వారంతా తహసీల్ కార్యాలయం నుంచి తమ నివాసాలకు తిరిగి వెళ్లారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి తీరని లోటు

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 1: విద్యాభివృద్ధికి అనేక చర్యలు చేపడతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌లో తీరని అన్యాయం చేసిందని తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ స్టీరింగ్ కమిటీ సభ్యులు తెలిపారు. బడ్జెట్‌లో విద్యకు అతి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ భూపాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు పోరెడ్డి రమణారెడ్డి, ఐత తిరుపతి, బానోత్ సేవ్ నాయక్, సోతుకు ప్రవీణ్ కుమార్, నాయకులు ప్రసన్నలక్ష్మి, నేరెళ్ల జోసెఫ్, కోమల, శంకరయ్య, రామకృష్ణ, రాందాస్, కృష్ణ, తిరుపతి, కాంతారావు పాల్గొన్నారు.

భూపాలపల్లిలో మోస్తరు వర్షం

కృష్ణకాలనీ, ఆగస్టు 1 : జిల్లా కేంద్రంలో గురువారం మధ్యాహ్నం మోస్తరు వర్షం కురిసింది. ఏకధాటిగా 30 నిమిషాల పాటు దంచికొట్టింది. దీంతో రోడ్లన్నీ వరద నీటితో నిండిపోయాయి.

మున్సిపల్ ఆదాయం పె